

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 23 | జనవరి | 2026 | పేజీలు : 17




## ప్రభుత్వానికి... ప్రజలకు మధ్య వారధిగా

# సూర్య నేటి దిన పత్రిక

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్


సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ,జనవరి 22 మేజర్ న్యూస్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య బలమైన వారధిగా నిలుస్తూ విశ్వసనీయ జర్నలిజంతో సూర్య నేటి దినపత్రిక ముందుకు వెళుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం సూర్య నేటి దినపత్రిక 2026 సంవత్సర క్యాలెండర్, డైరీ ని జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను మిగతా 2లో..

# పులకించిన మేడారం

**సమ్మక్క సారలమ్మ నామస్మరణతో మార్మోగిన గద్దెల ప్రాంగణం**

**తరలివచ్చిన వేలాది మంది భక్తులు**



తాడ్వాయి జనవరి 22మేజర్ న్యూస్ సూర్య: మేడారం వన దేవతలకు మొక్కుల పర్వం కొనసాగుతోంది.బుధవారం మేలిగే లిగే పండుగ నిర్వహించడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులకు మహా జాతర మొదలైందనే మిగతా 2లో..



## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

6లో

అన్ని రంగాల్లోనూ మహిళలకు అవకాశాలు

ప్రభుత్వ పథకాల ప్రయోజనం చేకూరాలి

మార్చి నెలాఖరుకు ప్రతి ఒక్క మహిళలకు చీరలు అందిస్తాం

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరెలు పంపిణీ

రూ. 2కోట్లతో నిర్మించనున్న సి.సి. రోడ్డు, సైడు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

## సమ్మక్కదేవతకు మొదటి మొక్కులు చెల్లించిన చంద వంశీయులు

3లో





## జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

మంత్రి పొన్నం

2లో

హనుమకొండ నుండి మేడారానికి

## హెలికాప్టర్ ప్రయాణం

హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో హెలికాప్టర్ సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



## ఘాటెక్కిన మిర్చి ధరలు

మార్కెట్లో క్వింటాల్ రూ. 23వేలకు పైగానే..

దిగుబడి తగ్గడం.. పచ్చళ్ల సీజనే కారణం



7లో

### ప్రభుత్వానికి.. ప్రజలకు మధ్య వారధిగా

## సూర్య నేటి దినపత్రిక



మొదటి పేజీ తరువాయి..

ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక విశేష కృషి చేస్తోందని ప్రశంసించారు. నిష్పక్షపాతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సూర్య దినపత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ బి. పురుషోత్తం జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేల్లోజు నవీన్ చారి, దేవరుప్పుల మండల రిపోర్టర్ భాషిపాక ఎల్లేష్, లింగాల ఘనపూర్ మండల రిపోర్టర్ గన్ను కార్తీక్, బచ్చన్నపేట మండల రిపోర్టర్ అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు

## సమన్వయంతో పని చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. జిల్లాలోని ఇటుక బట్టీలు, కర్మాగారాలలో పని చేస్తున్న వలస కార్మికుల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని, కొందరు పిల్లలకు ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. అటువంటి పిల్లలను గుర్తించి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలన్నారు.వారు విద్యను అభ్యసించేందుకు భాష అడ్డంకి కాకుండా వారి మాతృ భాషా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, ఆయా భాషల్లో భోదించగల సిబ్బందిని గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాలలను పనిలోకి తీసుకునే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, డీఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, డీసీపీవో ఉమా, ఏహెచ్టీయూ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్,చైల్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ వసుధ , సభ్యులు షాహెదా, మధు,సుజాత, రామలీల, లేబర్ అధికారులు, చైల్ హెల్ప్ లైన్ సిబ్బంది, ఎన్జీఓ ల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# మేడారం జాతరకు

# 165 కోట్లతో రహదారుల నిర్మాణం

### 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 22 (మేజర్ న్యూస్): ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాల పల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితోపాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమత్తులు చేపట్టడం జరిగింది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు.

### 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం

మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

## జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి : మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఈ నెల 28 నుంచి 31 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగనుంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మినీ మేడారంగా పేరుగాంచిన ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని అధికారులను, ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించారు. తల్లుల గద్దెల వద్ద జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా, భద్రత వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, పిడిశెట్టి కనకయ్య, గుడికందుల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# పులకించిన మేడారం

మొదటి పేజీ తరువాయి..

సంకేతాలు వెళ్లాయి.దీంతో రాష్ట్ర లోనే కాకుండా పోరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆదివాసి ఆచార సంస్కృతి సంప్రదాయాలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. సమ్మక్క ,సారలమ్మ ,గోవిందరాజు, పడిగిద్ద రాజుల గద్దెలపై పసుపు కుంకుమ బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లిస్తున్నారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు(





పుట్టు వెంట్రుకలు) తీసి అమ్మవార్ల గద్దెల పై సమర్పిస్తున్నారు.మహా జాతర ఆరు రోజులు ఉన్నప్పటికీ భక్తులు దర్శనానికి పోటెత్తుతున్నారు. భక్తుల సౌకర్యార్థం నలువైపుల గల జిల్లాల నుంచి ఆర్ టి సి అధికారులు బస్సులను ఏర్పాటు చేశారు. దీంతో జాతరకు ముందుగానే అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించి మొక్కులు చెల్లించుకుని తిరుగు ప్రయాణం అవుతున్నారు.

# తండాల అభివృద్ధికి కొండంత అండ

**రూ.7కోట్ల 22 లక్షల 9వేల తో ప్రతిపాదనలు**

**గీసు' కొండ' మండలంపై మంత్రి సురేఖ స్పెషల్ ఫోకస్**

**మారనున్న తండాల రూపు రేఖలు**

**రాంపురం సర్పంచ్ - రడం భరత్**





గీసుగొండ జనవరి 22 మేజర్ న్యూస్: (సూర్యతండా)మండలంలోని గ్రామపంచాయతీ తండాల అభివృద్ధికి మంత్రి కొండా సురేఖ ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు రాంపురం సర్పంచ్ రడం భరత్ పేర్కొన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల లోటును అధిగమించాలన్న లక్ష్యంతో మండలంలోని గ్రామపంచాయతీ తండాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి,మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం వంటి అంశాలపై 55 రకాల ప్రతిపాదనలకు రూ.7కోట్ల 22 లక్షల 9వేలతో అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ప్రజా సంక్షేమం,గిరిజనాభివృద్ధిని ప్రధాన ప్రాధాన్యంగా తీసుకున్న మంత్రి ఈ ప్రతిపాదనలను అత్యంత సానుకూలంగా పరిగణించి,ట్రైబల్ ఫండ్స్ లేదా ఇతర ప్రభుత్వ నిధుల ద్వారా అభివృద్ధి పనులు అమలు చేయాల్సిన అంశంపై సంబంధిత గిరిజన శాఖ మంత్రికి అధికారిక లేఖను ఫార్వర్డ్ చేస్తూ తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేసినట్లు రాంపురం సర్పంచ్ రడం భరత్ పేర్కొన్నారు.ఈ ప్రతిపాదిత పనుల మొత్తం అంచనా వ్యయం సుమారు రూ. 7 కోట్ల22 లక్షల 9వేలు ఉందని తెలిపారు. ఎన్నాళ్లుగానో తండా ప్రజలు ఎదురుచూస్తున్న మౌలిక వసతులకు కార్యరూపం దాల్చే దిశగా ప్రభుత్వ యంత్రాంగం వేగంగా కదులుతున్న నేపథ్యంలో గిరిజన సమాజంలో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడిందన్నారు.దీంతో గీసుగొండ తండాల అభివృద్ధి ప్రయాణంలో ఒక చారిత్రక మలుపుగా నిలవనుందని,ప్రజల అవసరాలను ప్రభుత్వ అజెండాగా మార్చగలిగిన రడం భరత్ చొరవతో నిర్ణయం తీసుకున్న మంత్రి కొండా సురేఖ నాయకత్వానికి తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేగం తగ్గించు.. ప్రమాదాలను నివారించు

**రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి**

**మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్**



మహబూబాబాద్ సూర్య (ప్రతినిధి, జనవరి 22మేజర్ న్యూస్):వేగం తగ్గించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయిచరణ్, వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం,జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం,రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించామని తెలిపారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల్లో భద్రతా భావన పెంపొందాలి

**ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేయాలి**

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**



మహబూబాబాద్ సూర్య (ప్రతినిధి, జనవరి 22మేజర్ న్యూస్): ప్రజల్లో భద్రతా భావన పెంపొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు.గురువారం జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు పురోగతి మరియు కోర్టు ఫలితాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో నేరాల గుర్తింపు మరియు డిటెక్షన్లో సీసీ కెమెరాల వినియోగంపై చర్చించారు.కీలక ప్రాంతాలు మరియు సున్నిత ప్రాంతాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా నమోదైన పెండింగ్ కేసులు,డిటెక్టెడ్ కేసులు మరియు కన్విక్షన్ సాధించిన కేసుల పురోగతిని సమీక్షించారు.తీవ్రమైన మరియు వివాదాస్పద కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు జరిపి, బలమైన సాక్ష్యాలతో చార్జ్ షీట్లు దాఖలు చేయడం ద్వారా కోర్టుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్ కేసుల తగ్గింపును లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.అంతేకాకుండా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కేసులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అక్రమ రవాణా, నిల్వ మరియు విక్రయాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్ర స్థాయి సమన్వయంతో దర్యాప్తు చేపట్టాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ను మరింత పటిష్టంగా నిర్వహించాలని,రాత్రి వేళల్లో పట్టణాలు, గ్రామాలు, హైవేలు, ఒంటరి ప్రాంతాలు మరియు సున్నిత ప్రాంతాల్లో నిరంతర గస్తీ నిర్వహించడం ద్వారా నేరాలను ముందుగానే నివారించవచ్చునని అన్నారు.పోలీస్ శాఖలోని అన్ని విభాగాల అధికారుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని తెలిపారు. ఫీల్ పోలీసింగ్, దర్యాప్తు మరియు ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.అనంతరం వివాదాస్పద కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి కోర్టుల్లో కన్విక్షన్లు సాధించిన పోలీస్ అధికారులకు అభినందన పత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో డిఎస్పీలు, అన్ని మండలాల సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కదేవతకు మొదటి మొక్కులు చెల్లించిన చంద వంశీయులు

తాడ్వాయి జనవరి 22మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసీల ఆరాధ్య దైవం మేడారంలో వెలసిన సమ్మక్క తల్లికి పుట్టింటి వారైనా చందా వంశీయులు మొదటి మొక్కులు చెల్లించారు.గురువారం ఆదివాసి ఆచార సంప్రదాయాలతో సమ్మక్క మొట్టమొదట పుట్టుపూర్వం బయ్యక్కపేటలోని చందవంశీయుల ఇంటిలో వెలిసిందని ఈవం శస్థులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని జరుగు మేడారం మహా జాతర కు మొదటి మొక్కులు చంద వంశీయులు చెల్లించడం ఆనవాయితీ.బయ్యక్కపేట గ్రామస్తులు డోలు వాయిద్యాలతో అమ్మవారికి పసుపు, కుంకుమ, బంగారం (బెల్లం)చీర, రెవిక,ఆకులు, వక్కలు, ఓడిబాల బియ్యం, గాజులు,కుడకలు,అద్దం, దువ్వెన తో పాటు పుట్టింటి వారు ఆడబిడ్డకు పెట్టాల్సిన వస్తువులన్నీ అమ్మవార్ల గద్దెపై సమర్పించి మొక్కులు చెల్లించారు.ఈ మహా జాతరకు దేశ నలమూలల నుంచి వచ్చే భక్తులు కు ఎలాంటి ఆపద రాకుండా చల్లగా చూడాలంటూ పాడి పంటలతో ఆయురారోగ్యాలతో భక్తులందరూ సుఖ సంతోషాల తో ఉండాలని, దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అమ్మ వారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి చందా బాబురావు, కుటుంబ సభ్యులతో పాటు చంద వంశీయులు పరమయ్య ,గోపాల్ రావు, వెంకన్న, గణేష్, రఘుపతిరావు, కళ్యాణ్, కిషన్ రావు, నరేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష



వరంగల్, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టరేట్లో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వైస్ ఛైర్పర్సన్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి జిల్లాలో పలు అభివృద్ధి పనులపైసంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించిన పెండింగ్ చెల్లింపులపై సమీక్షించి, సంబంధిత శాఖలు వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలన్నారు. రోడ్డు పనుల విషయంలో ఫేజ్-1లో పూర్తైన పనుల పురోగతిని పరిశీలించి, ఫేజ్-2లో రోడ్ల నిర్మాణానికి భూసే కరణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్నవరంగల్ బస్ స్టాండ్ పనుల పురోగతి సమీక్షించి పనుల్లో వేగం పెంచి నిర్ధేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఉర్సు గుట్ట సుందరీకరణ పనులను, దామెర చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు వేగవంతం చేయాలని అన్నారు. పాకాల సరస్సులో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, మరింత అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఖిలా వరంగల్ లోని పురావస్తు మ్యూజియంలోని మౌలిక వసతులు, నిర్వహణ, సందర్శకుల సౌకర్యాలపై సమీక్షించి, పురావస్తు శాఖతో సమన్వయంతో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. పైడిపల్లి ప్రాంతంలోని సుందరీ కరణ అంశాలపై కూడా సమీక్షించి,



పెండింగ్ సమస్యలను పరిష్కరించి పురోగతి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు లో 5 ఎకరాల స్థలాన్ని కుడా కు అభివృద్ధి నిమిత్తం వెంటనే అప్పగించటకు చర్యలు చేపట్టాలని జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ జోనల్ మేనేజర్ స్వామి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిని ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు

**పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపించాం**

**శంకర్ నాయక్ కు కబ్జాల మీద ఉన్న సోయి అభివృద్ధి మీద లేదు**

**ప్రజలకు మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి**

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 22మేజర్ న్యూస్):మానుకోట నియోజకవర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.గురువారం పట్టణంలోని రూ,3కోట్ల 66 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2 పర్యాయాలు మానుకోట ప్రజలు ఎంతో విశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీ కి ఓట్లు వేసి శంకర్ నాయక్ ను గెలిపిస్తే తను మాత్రం మానుకోట భూములను కబ్జాచేసి ఎంతో మంది పేద గిరిజన,దళితుల భూములను కబ్జా చేసిన నీచ చరిత్ర కలిగిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కి కాంగ్రెస్ పార్టీ నీ విమర్శించే నైతిక హక్కు లేదని విమర్శించారు. మున్సిపాలిటీకి సుమారుగా రూ,79 కోట్ల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా గత ప్రభుత్వం లో మానుకోట మున్సిపాలిటీ కి అప్పటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ను పిలిపించి హంగు ఆర్భాటాలతో రూ,50 కోట్లు ఇస్తున్నట్లు ఎన్నికల ముందు మానుకోటలో





పైలాన్ ను శంకుస్థాపన చేసి ఒక్క రూపాయి కూడా ఇవ్వని పార్టీ అంటే అది బిఆర్ఎస్ పార్టీ అని మండిపడ్డారు.నియోజక వర్గంలో ఎవరు..ఏమిటి...?అని ఎవరి హయంలో అభివృద్ధి జరిగిందొ అని ప్రతి ఒక్కరికి తెలుసు అని అన్నారు.2 సంవత్సర కాలంలో సుమారు రూ,700 కోట్ల నిధులు తీసుకువచ్చి ప్రజల మన్నలను పొందుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఇలా దిగజారుడు నీచ రాజకీయం చేస్తుంటే ప్రజలు తగిన గుణపాఠం చెపుతరాని హెచ్చరించారు.కబ్జాలు,కమిషన్ లు, రౌడీఇజం,బ్లాక్ మెయిలింగ్ బెదిరింపులు విటన్నీటితో పదేళ్ళు లో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారని, మానుకోట ప్రజలు ప్రజలు భయాందోళనలో ఉన్నారని ఆరోపించారు.అంతేకాకుండా మా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నియోజక వర్గ ప్రజలు స్వేచ వాయువులు పిలుస్తున్నారని తెలిపారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ ఎస్ లేదన్నారు.పదేళ్ళు నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన శంకర్ నాయక్ నియోజకవర్గం ప్రజలకు బేషరతుగా క్షమాపణ డిమాండ్ చేశారు.అంతేకాకుండా నియోజక వర్గానికి ఎవరు హయంలో అభివృద్ధి జరిగిందో ఎవరు కబ్జాలకు పాల్పడ్డారో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్,మాజీ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు గణపురం అంజయ్య,జిల్లా నాయకులు,పట్టణ నాయకులు ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రంజాన్ మాసం వేడుకల నిర్వహణ**

## పకడ్బందిగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ కె అనిల్ కుమార్**





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, జనవరి 22మేజర్ న్యూస్): పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్ అన్నారు. గురువారం పవిత్ర రంజాన్ మాసం వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుండి మార్చి 18 వరకు పవిత్ర రంజాన్ మాసం జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం కల్పించే మసీద్ల సుందరీ కరణ, లైటింగ్ త్రాగునీరు తదితర నిర్వహణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందులో స్థానిక అధికారులు సానిటేషన్ తదితర అంశాలను తనిఖీ చేసుకోవాలని, భద్రత కల్పించాలని, అన్ని విభాగాల సమన్వయంతో పండుగ విజయవంతం చేయుటకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డి.ఎస్.పి తిరుపతిరావు,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు, మసీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, ముస్లిం మత పెద్దలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ నుండి మేడారానికి హెలికాప్టర్ ప్రయాణం

హనుమకొండ, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: మేడారం దర్శనానికి వెళ్లే భక్తుల కోసం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ప్రయాణ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.గురువారం హనుమకొండలోని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో మేడారం భక్తుల కోసం ఏర్పాటు చేసిన హెలికాప్టర్ సేవలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టూరిజం డెవలప్మెంట్ కార్యక్రమం లో భాగంగా హనుమకొండలో మేడారం జాతరకు సంబంధించి హెలికాప్టర్ రైడ్ ప్రారంభించినట్లు తెలిపారు. హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం నుండి ఒక హెలికాప్టర్, మేడారంలో మరొక హెలికాప్టర్ ఉంటుందని అన్నారు. మేడారం వెళ్లే భక్తుల కోసం హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి మేడారానికి, తిరిగి హనుమకొండ కు చేరే వరకు ఒక్కరికి రూ. 31వేలు చార్జ్ చేస్తారని తెలిపారు. ఐదు నుండి ఏడు నిమిషాల వరకు జాయ్ రైడ్ కోసం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. హెలికాప్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, సూర్య కిరణ్, సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు జాయ్ రైడ్ చేశారు.

**మేడారం మహా జాతరకు హెలికాప్టర్ సర్వీస్..**

ములుగు జిల్లా యంత్రాంగం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 2026 మేడారం మహా జాతర సందర్భంగా భక్తులకు హెలికాప్టర్ సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. మేడారం జాతర సందర్భంగా ఈ నెల 31 వరకు హన్మకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి మేడారం వరకు, విఐపి దర్శనం తర్వాత మేడారం నుంచి హనుమకొండ వరకు ప్రయాణ సౌకర్యం.

టికెట్ ధరలు.. ఒకరికి 35,999 (రౌండ్ ట్రిప్), జ్వాయిడ్ మేడారం జాతరను ఆకాశం నుంచి 6-7 నిమిషాలు వీక్షించడానికి ఒకరికి 4,800.

స్పెషల్ ఆఫర్... జనవరి 23 వరకు బుకింగ్ చేస్తే 30,999, 24 తేదీ నుంచి 35,999 కొత్తగా రూపొందించిన మేడారం టెంపుల్ సౌకర్యార్థం ఒక హెలికాప్టర్ రౌండ్ ట్రిప్పు, రెండవది జ్వాయిడ్కు ఏర్పాటు. గత 10 సంవత్సరాలుగా సేవలందిస్తున్న థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది. బుకింగ్ కొరకు ఫోన్ నెంబర్లు 9676320139, 8530004309, 7660939509 వెబ్సైట్: www.helitaxii.com సంప్రదించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ తెలిపారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట



**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం**

**గోదావరి జలాలను ములుగు లోని అన్ని ప్రాంతాలకు తరలించడానికి చర్యలు**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**





ములుగు, సూర్యప్రతినిధి జనవరి 22 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం లోని జీవాంతరావు పల్లి లో 20 లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, ఇందిరమ్మ ఇల్లు, 5 లక్షల తో నిర్మించిన హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడ, 3 కోట్ల 50 లక్షల తో నిర్మించిన పిడబ్ల్యూడి ములుగు నుండి గణేష్ పల్లి వయా జీవాంతరావు పల్లి వరకు డబుల్ లైన్ రోడ్డు డివైడర్ సెంట్రల్ లైటింగ్ లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా కొనసాగినప్పటికీ ఒక్క రూపాయి కేటాయించక పోవడంతో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయానని, నేడు ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. జిల్లాలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తనదని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి తెలిపారు. ములుగు నియోజకవర్గంలో సమ్మక్క సారక్క బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టు నిర్మించినప్పటికీ అప్పటి పాలకులు వారి వారి ప్రాంతాలకు గోదావరి జలాలను పోయాఅని, నేడు గోదావరి జలాలను నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు తరలించి రెండు పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనిలో భాగంగా మేడారంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో 143 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఏర్పాటు చేసి ములుగు మండలంలోని అన్ని ప్రాంతాలకు నీటిని తరలించే విధంగా ఆమోదం తెలుపడం జరిగిందని, రామప్ప నుండి లక్నవరం సరస్సు కు గోదావరి జిల్లాల తరలించడానికి 35 కోట్లు విడుదల అయ్యాయని అన్నారు. మేడారం చేరుకోవడానికి పర్యాటకులు ప్రస్తుతం జంగాలపల్లి మీదుగా రామప్ప చేరుకుంటున్నారని, పర్యాటకులు భక్తులు చుట్టూ తిరిగి వెళ్లకుండా ములుగు నుండి ఇదే రహదారి గుండా రామప్ప వెళ్లడానికి రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్ప సరస్సులో 13 కోట్ల రూపాయలతో ఐలాండ్ నిర్మించి శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి మేడారం మహా జాతరను పురస్కరించుకొని మహిళా సంఘాలకు చెందిన 560 మందికి ఆర్థిక సహాయం చేసి వివిధ వ్యాపారాలు కొనసాగించడానికి అవకాశం కల్పించామని, వెనుకబడిన ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని వివరించారు. నాయకుడు అనే ప్రతి వ్యక్తి గెలిచిన ఓటమి చెందిన ప్రజల మధ్య ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు 8 కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు ఇచ్చాం

**అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఇచ్చిన**

**మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలి**

**లేదంటే పనులు రద్దు చేయండి**

**ఎంపీ నిధుల నుండి ఇచ్చిన ప్రతి అభివృద్ధి**

**పురోగతి పనులు పబ్లిక్ డొమైన్ లో ఉండాలి**

**టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలి**

**ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను**

**వేగవంతంగా పూర్తి చేయలి**

**అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా**

**నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలి**

**ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి**

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**





హనుమకొండ, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం హనుమకొండ కలెక్టరేట్లోని ఎంపీ ఛాంబర్లో చీఫ్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధుల నుండి మొత్తం రూ. 8 కోట్ల 30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చిన తేదీ నుంచి మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో పనులు రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ నిధుల ద్వారా చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించిన పురోగతి వివరాలు తప్పనిసరిగా పబ్లిక్ డొమైన్లో ఉంచాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి టెక్నికల్ సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు.నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, ఆరోగ్యం, విద్య వంటి రంగాలతో పాటు ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేసే కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత కాలపరిమితిలోనే పనులు పూర్తయ్యేలా కఠినంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.సమావేశంలో అధికారులు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, పెండింగ్ ప్రాజెక్టుల స్థితి, భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలను ఎంపీకి వివరించారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులకుసూచించారు. సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చీఫ్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ రెడ్డి, చంద్రకళ, కొట్యా నాయక్, బాబురావు, పంచాయతీరాజ్ అధికారులు ఆత్మారామ్, రమేష్ బాబు, కిషన్, సతీష్ బాబు, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఈడబ్ల్యూఐడిసీ అధికారి కిషన్, డిడబ్ల్యుఓ రాజమణి, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



భూపాలపల్లి,సూర్య ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్:మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని కాంక్షించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ముందుకు పోతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉండాలంటే స్వతహాగా ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టగానే మహిళలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మండల సమాఖ్య లకు బస్సులు ఇస్తున్నామని అట్టి బస్సులు ఆర్టీసీ ద్వారా నెలకు ఒక బస్ కు 70 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఐకెపి మహిళలకు ఇచ్చామని తెలిపారు. గత సంవత్సరం పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు .560 మంది మహిళలకు మేడారంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై కట్టుకోలేని పేదలకు లక్ష రూపాయలు రుణం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ అవుట్లెట్లు మంజూరు చేసామన్నారు. మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని మహిళా సంఘాలు బాధ్యత తనకు అప్పగించారని తెలిపారు. పేదరికం తగ్గాలని ప్రభుత్వ పథకాలు వల్ల ప్రయోజనం చేకూరాలని ఆమె తెలిపారు.

మహిళా సంఘాల సభ్యులు ఏదైనా ప్రమాదం వల్ల మరణిస్తే 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 410 మందికి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది మహిళలు మహిళ సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. రుణం తీసుకున్న సభ్యులు మరణిస్తే 2 లక్షలు రుణ బీమా ద్వారా మాఫీ చేస్తున్నామన్నారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని తెలిపిన మంత్రి మార్చి నెలాఖరు వరకు ప్రతి ఒక్క మహిళలకు చీర అందిస్తామన్నారు. 3500 కోట్లు గత ప్రభుత్వం పావల వడ్డీ ఎగ్గొట్టిందని కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత



మహిళల పేరుతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. సంఘాలను ఇబ్బంది పెట్టకుండా రుణాలు ఇప్పించాలని సోలార్ పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు వంటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 63 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రధాన లక్ష్యంతో మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్తు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరుతో పాటు పాత కార్డులో మార్పులు చేర్పులు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కేజీల బియ్యం ఇస్తున్నామన్నారు భూపాలపల్లి. మున్సిపాలిటీలో నూతన రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా 14 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికి పేదలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నమన్నారు. 200 లోపు ఉచిత విద్యుత్ తీస్తున్నామన్నారు. 21,000 కోట్ల రుణమాఫీ చేసామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి డివిజన్ కి 20 చొప్పున 600 ఇండ్లు మంజూరు చేసామన్నారు. నియోజకవర్గంలో 3500 మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి లో 12 కోట్లతో ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేశామన్నారు. 203 వైద్య,



ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేశామన్నారు. 14 కోట్లతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. 165 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్టు తెలిపారు. ఏటీసీ, నర్సింగ్ కళాశాలను నిర్మించినట్లు తెలిపారు. 5.50 కోట్లతో మహిళా సంఘ భవనం, 5.50 కోట్లతో వృత్తి శిక్షణ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. 200 కోట్ల రూపాయలు రహదారుల అభివృద్ధికి సీతక్క మంజూరు చేశారని ఈ సందర్భంగా అభినందించారు. కోటంచ అభివృద్ధికి 12 కోట్లు కేటాయించి యాదగిరిగుట్ట మాదిరిగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలో 21326 మందికి ఇందిరమ్మ చీరలు పంపణి చేస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయ సంఘాల సభ్యులతో పాటు 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేసస్తున్నామన్నారువార్డులు వారిగా షెడ్యూల్ తయారుచేసి ప్రత్యేక అధికారులను నియమించి చీరల పంపిణీ చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమాలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. మహిళల అభివృద్ధికి కలెక్టరేట్ తో పాటు మండల కార్యాలయాలలో మహిళ క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఫిష్ మొబైల్ అవుట్లెట్స్ మంజూరు చేసినట్లు తెలిపారు. రెండు మెగా వాట్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్ లు మంజూరు చేసామన్నారు.10 మండలాల్లో మహిళలకు ఆర్టీసీ బస్సులు మంజూరు చేసామని అన్నారు. కుట్టు మిషన్లు, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలల్లో అభివృద్ధితో పాటు విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహిళలకు 38 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. అంతకు ముందు మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో రామాలయం నుండి 5 ఇంక్లైన్ జంక్షన్ వరకు 2కోట్లతో నిర్మించనున్న సి.సి. రోడ్డు మరియు సైడు కాలువ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోన, మెప్మా పిడి రాజేశ్వరి పాల్గొన్నారు.

## టెండర్ పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష



వరంగల్ టౌన్, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: టెండర్ ప్రక్రియ పూర్తి అయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కౌన్సిల్ ఆమోదం పొందిన వివిధ అభివృద్ధి పనులకు టెండర్ పిలవాలని, టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనుల అగ్రిమెంట్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చూడాలని, గతంలో రీ కాల్ అయి టెండర్ కానీ పనులను వీటితో పాటు రీ కాల్ చేసేలా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ ,ఈ ఈ లు రవికుమార్, సంతోష్ బాబు, మహేందర్, మాధవి లత ,డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్ల మాయలో యువకుడి విషాదాంతం



భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య): ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు యువత జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయనే దానికి మరో నిదర్శనంగా హనుమకొండ జిల్లా భీమదే వరపల్లి మండలం ములుకనూర్ గ్రామంలో చోటుచేసుకున్న విషాద సంఘటన నిలిచింది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో ఆన్లైన్ బెట్టింగ్కు అలవాటు పడి, అప్పుల భారం భరించలేక ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ములుకనూర్ గ్రామానికి చెందిన సుంచు రాంచరణ్ (23) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. అప్పటి నుంచి తన నానమ్మ మధురమ్మ సంరక్షణలో పెరిగి పెద్దవాడయ్యాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో చదువు మధ్యలోనే ఆపేసి ఉపాధి కోసం బయటకు వెళ్లాడు. కొన్నేళ్ల పాటు మంచిర్యాల జిల్లాలో వివిధ రకాల పనులు చేస్తూ జీవనం సాగించాడు. నాలుగు నెలల క్రితం మళ్లీ స్వగ్రామం ములుకనూర్కు వచ్చి నానమ్మ వద్ద ఉంటూ, తన సొంత అక్క అత్తగారు నివసించే వేలేరుకు వెళ్లి అక్కడే ఉండేవాడు. ఉపాధి కోసం కొత్తకొండలోని ఓ పెట్రోల్ బంక్లో దినసరి కూలీగా పనిచేస్తూ ప్రతి రోజు వేలేరు నుంచి పని కోసం వెళ్లి వచ్చేవాడు. కుటుంబాన్ని ఆదుకోవాలనే బాధ్యత భావంతో కష్టపడి పని చేస్తున్నప్పటికీ, త్వరగా డబ్బు సంపాదించాలనే ఆలోచన అతడిని ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల వైపు నడిపించింది. సంక్రాంతి పండుగకు ముందు నానమ్మ ఇంటి మరమ్మతుల కోసం మహిళా సంఘం నుంచి రూ.90 వేల అప్పు తీసుకున్నారు. ఆ మొత్తాన్ని రాంచరణ్ బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. ఆ డబ్బును ఇంటి పనులకు ఉప యోగించాల్సిన బదులు, తక్కువ సమయంలో ఎక్కువ లాభం వస్తుం దనే మాయలో ఆన్లైన్ బెట్టింగ్ యా ప్లలో పెట్టాడు. మొదట కొంత లాభం వచ్చినట్లు అనిపించినా, క్రమంగా నానమ్మ అప్పు డబ్బుతో పాటు ఇ తరుల వద్ద తీసుకున్న అప్పు మొత్తా న్ని కూడా బెట్టింగ్లో పెట్టి భారీగా నష్టపోయాడు. పండుగ అనంతరం ఇంటి మరమ్మతులు చేపట్టాల్సిన సమ యం దగ్గరపడడంతో ఖాతాలో డబ్బు లు లేవన్న విషయం గుర్తించిన రాంచరణ్ తీవ్ర మనస్తాపానికి లోనయ్యాడు. అప్పులు ఎలా తీర్చాలి? నానమ్మ కు ఏం చెప్పాలి? అన్న ఆలోచనలతో మానసికంగా పూర్తిగా కుంగిపోయాడు. ఈ క్రమంలో సోమవారం నాడు వేలేరు గ్రామ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు విషయం తెలుసుకుని వెంటనే అతడిని వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో బుధవారం సాయంత్రం మృతి చెందాడు. రాంచరణ్ మృతితో ములుకనూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నానమ్మ మధురమ్మ మనవడి మృతిని జీర్ణించుకోలేక కన్నీరుమున్నీరవుతోంది. ఈ ఘటనపై మృతుడి బావ జెట్టి విష్ణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల కారణంగా యువత ఆర్థికంగా, మానసికంగా కుంగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఘాటెక్కిన మిర్చి ధరలు

### మార్కెట్లో క్వింటాల్ రూ. 23వేలకు పైగానే
### దిగుబడి తగ్గడం..పచ్చళ్ల సీజనే కారణం

వెంకటాపురం నూగూరు, జనవరి 22 సూర్య మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ తర్వాత మిర్చి ధరలు ఘాటెక్కిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి దిగుబడులు తగ్గడం, పచ్చళ్ల సీజన్ కావడంతో మిరపపొడి తయారీకి ఉపయోగించే మిర్చికి బాగా డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని వరంగల్, మలక్పేట్ మార్కెట్తోపాటు గుంటూరు మిర్చియార్డులో 341, దేవనూరు డీలక్స్ రకాలకు ధర బాగా పెరిగింది. దేవనూరు డీలక్స్ రకం మిర్చి ధర క్వింటా రూ. 4వేలకు పైగా ధర పెరగగా, 341, 334, నంబర్-5





రకం మిర్చిలు ధరలు పెరిగి డీలక్స్ రకంతో మిర్చితో పోటీపడుతున్నాయి. గత నెల రోజులుగా గుంటూరు మిర్చియార్డుకు కారం మిర్చి సరఫరా బాగా తగ్గిపోవడంతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఈనెల 6న క్వింటా రూ.20,500 పలికిన ఈ మిరపకాయల ధరలు..క్రమంగా పెరుగుతూ రూ.23వేలకు చేరింది. ముఖ్యంగా 341,355, దేవనూర్ డీలక్స్ వంటి రకాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దిగుబడులు తగ్గడం, కారం మిల్లులు, పచ్చళ్ల తయారీలో ఈ రకాలకు మంచి ఆదరణ ఉండటంతో వీటి ధరలు అమాంతంగా పెరిగాయి. ఇతర వ్యాపారుల్లో కొందరు ప్రస్తుతం మిర్చికి డిమాండ్ ఉండటంతో మిర్చిని స్టోర్ చేసి క్యాష్ చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా, చాలాకాలంగా పడిపోయిన మిర్చి ధరలు ప్రస్తుతం పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
### ఉప్పల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కమలాపూర్ రూరల్, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి నమోదు, ల్యాబొరేటరీ, ఇన్ పేషంట్ వార్డ్, ఇతర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారని, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబొరేటరీ లో ఏయే పరీక్షలను నిర్వహిస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలు, గర్భిణీలకు అందించే వైద్య సేవలు, కుక్క కాటుకు సంబంధించిన కేసుల రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. గర్భిణీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏయే టెస్టులను నిర్వహిస్తున్నారని మెడికల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారా అని, టీబీ



నియంత్రణకు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెస్టులు తక్కువగా ఉండటంపై కలెక్టర్ ఆరా తీశారు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో టెస్టులు చేయలేకపోయామని, ఇటీవలనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ల్యాబ్ టెక్నీషియన్ ను కేటాయించడంతో అవసరమైన వారికి టెస్టులను చేస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ కలెక్టర్ కు వివరించారు. ఆరోగ్య కేంద్రంలో అవసరం మేరకు వివిధ రకాల టెస్టులను మెరుగుపరుస్తామని కలెక్టర్ కు తెలియజేశారు. అక్కడికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. ఇన్సులిన్ అవసరం మేరకు ఇవ్వాలని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్సులిన్ కొరత లేదని, షుగర్ పేషెంట్లకు సరిపోను ఇన్సులిన్ ఇస్తున్నట్లు డాక్టర్ పద్మశ్రీ తెలియజేశారు. ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవలు నిమిత్తం వచ్చే రోగులకు అవసరమైన మేరకు టెస్టులను నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

### నగరంపల్లి మీదుగా గుర్రంపేటకు బస్సు సర్వీస్ నడపాలి



గణపురం రూరల్, జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య: గతంలో నడిపిన విధంగా గణపురం హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని గణపురం మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో ఏర్పడక ముందు పరకాల డిపో నుండి ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసు హనుమకొండ కు వెళ్లి రాత్రి 9 గంటల తర్వాత పరకాల రేగొండ, గాంధీనగర్ మీదుగా గణపురం చేరుకొని ఇక్కడే నైట్ హాల్ట్ చేసి తిరిగి ఉదయం 5 గంటలకు జంగాలపల్లి ములుగు హనుమకొండ మీదుగా హైదరాబాద్ వెళ్ళేది. దీంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఉదయం గణపురం చేరుకొని నైట్ హాల్ట్ బస్సులో వెళ్లేవారు. కొద్దిరోజులపాటు భూపాలపల్లి డిపో నుండి కూడా అప్పటి స్పీకర్ మధుసూదనాచారి చొరవతో ఉదయం వేళ హైదరాబాద్ బస్సు సర్వీసును నడిపించారు. అనంతరం టార్గెట్ రావడం లేదని బస్సును రద్దు చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన గణపురం మండల కేంద్రం నుండి కనీసం ఒక్క ఎక్స్ ప్రెస్ ఆర్టీసీ బస్సు కూడా లేకపోవడం పట్ల మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గతంలో పరకాల డిపో నుండి వెల్తుర్లపల్లి క్రాస్ మీదుగా కొండాపూర్ గుర్రంపేటకు ఆర్డినరీ బస్సు వెళ్ళేది ఆ బస్సును కూడా రద్దు చేయడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుర్రంపేటకు వెళ్లే బస్సును పునరుద్ధరిస్తూ నగరంపల్లి అప్పయ్యపల్లి మీదుగా కొండాపురం గుర్రంపేట వెళ్లే విధంగా బస్సు సర్వీసును కొనసాగించాలని వాగవతలి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును తిరిగి ఉదయం 5 గంటలకు వెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## హరిహర క్షేత్రానికి బాపురెడ్డి దంపతులు ఆర్థిక సహాయం

### పట్టణ కేంద్రంలో వైభవంగా హరి-హర క్షేత్రంలో అభిషేక మహోత్సవం
### రూ 65 వేలు ఆర్థిక సాయం



తొర్రూరు జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక పట్టణ కేంద్రంలో భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారమై భక్తుల ను పులకరింప జేస్తూ, శివ-కేశవ తత్త్వ సమన్వ యానికి ప్రతీకగా నిలిచిన తొర్రూర్ డివిజన్ కేంద్రం నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రముకు వెళ్లే రహదారి ప్రక్కన ఉన్న హరి-హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలోహరిహర సుతుడు అయ్యప్ప స్వామికి ఆలయంలో ఉన్న మూల విరాట్టులకు అభిషేక మహోత్సవంను ఆలయ ప్రధాన అర్చకులు శివ శ్రీనివాస్ అర్చక స్వాములు ఇంత కన్నుల పండుగగా నిర్వహిం చారు . ఈ సందర్భం గా ఆలయ ట్రస్ట్ చైర్మన్ దారం ప్రసాద్ మాట్లా డుతూ ఆలయ అభివృద్ధి ప్రతి భక్తుడి ధర్మకర్తవ్యమని స్పష్టం చేస్తూ,ట్రస్ట్ మెంబర్లు, మెట్ల దాతలు, విగ్రహ దాతలు బకాయి లను వెంటనే చెల్లించి పవిత్ర దేవాలయ అభివృద్ధికి చేయూత నివ్వాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ మహోత్సవముకు చాపల బాపు రెడ్డి అనిత దంపతులు రూ. 65,116/లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని సురేష్, తునం శ్రవణ్,దుబ్బాక వెంకటరెడ్డి, మహబూబ్ రెడ్డి, బిజ్జాల అశోక్, బిజ్జాల వెంకటరమణ, కాంతాల సోమిరెడ్డి రేగురు శ్రీనివాస్, బట్టి కమల్, మహేష్, పెదగాని చిన్న సోమయ్య పోతరాజు యాకేందర్, నిమ్మల శేఖర్ రావుల వెంకటరెడ్డి లు పాల్గొనగా చాపల బాపు రెడ్డి మాట్లాడుతూ ఝాన్సీ యశస్విని రెడ్డి సహకారంతో నవగ్రహ మంటపం, ప్రహరీ గోడ నిర్మాణం, హోమశాల అభివృద్ధి వంటి మహత్తర ఆలయ అభివృద్ధి పనులకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని భక్తుల సమక్షంలో ప్రకటించారు భక్తి, సేవ త్యాగం భావాలతో హరి-హర క్షేత్రం మరింత మహిమాన్వితంగా విరాజిల్లాలని వారు ఆకాంక్షించారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**చేసిన సేవలు కలకాలం గుర్తుండిపోతాయి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి**

**దనసరి అనసూయ సీతక్క**

**సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్:గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని చేసిన సేవలు కలకాలం గుర్తుం డిపోతాయని గ్రామాలు కన్నతల్లిలాంటివని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరుగుతున్న సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతి లకు వచ్చే నిధులపై పూర్తి అవగాహన కలిగి, వాటిని సమర్థంగా వినియోగించి సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. పదవులు తాత్కాలికమని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం



చేసుకొని చిరస్థాయిగా పేరు నిలిచేలా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ఇప్పటికే రూ.237 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచులు, సర్పంచులు సమన్వయంతో ప్రజల గుండెల్లో నిలిచే పనులు చేయాలని సూచించారు. గ్రామస్థాయి మాస్టర్ ప్లాన్ రూపొందించుకొని, గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు త్వరలో మంజూరవు తాయని తెలిపారు.పుట్టి పెరిగిన ఊరికి రాష్ట్ర, జాతీయ అవార్డులు సాధించేలా కృషి చేయాలని, ఇష్టంతో కష్టపడి పనిచేయాలని సర్పంచులకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో సర్పంచులు భాగస్వాములు కావాలని కోరారు. కటిక పేదరిక నిర్మూలన, చిన్నపిల్లల వివాహాల నివారణలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. అధికారం ఉందని నిధుల దుర్వినియోగానికి పాల్పడొద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమ్మక్క-సారక్క జాతరకు సర్పంచులను ఆహ్వానించారు.అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక వనరుల ద్వారా పంచాయతిలకు ఆదాయం సమకూర్చుకునే సమగ్ర కార్యాచరణ రూపొందించాలన్నారు. మూడు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేయాలని సూచించారు. సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరుడని, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేవకుల్లా పనిచేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ శిక్షణలో ఇచ్చిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమగ్ర పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభి వృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర సందర్భంగా అమ్మవార్ల పూజారులకు పట్టు వస్త్రాల పంపిణీ

**సమ్మక్క-సారలమ్మ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ**

**మేడారంలో అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలన**

**రాష్ట్ర మంత్రి సీతక్క**



తాడ్వాయి జనవరి 22మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మేడారం పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఐటీడీఏ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో అమ్మవార్ల పూజారులకు పట్టు వస్త్రాలను మంత్రి సీతక్క అందజేశారు.అనంతరం ఎన్ఐటి మాజీ ప్రొఫెసర్ పాండురంగారావు రచించిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జీవిత చరిత్ర గ్రంథాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జీవిత చరిత్రపై పాండురంగారావు చేసిన చారిత్రక పరిశోధనను ప్రశంసించారు.ఇలాంటి మరిన్ని పరిశోధనలు జరగాలని, మేడారం జాతరకు యునెస్కో గుర్తింపు తీసుకురావాలన్న ఆకాంక్షను మంత్రి వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి సీతక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణాన్ని దర్శించుకున్నారు.గద్దెల వద్ద త్రాగునీటి సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు





తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పక్కనే నిర్మాణంలో ఉన్న క్యూ లైన్ పనులను పరిశీలించి, వాటిని త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను సందర్శించి, అక్కడ అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను పరిశీలించారు. జాతర విధుల్లో నిమగ్నమయ్యే సిబ్బందికి వసతి, భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని మంత్రి సందర్శించారు.అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి, జాతర సమయంలో మ్యూజియానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులన్నీ సమయానికి పూర్తి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుదీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ప్రొఫెసర్ పాండు రంగారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి

### కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

### సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలి

### జిల్లా నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్:ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నేర నియంత్రణ, శాంతి- భద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవలపై సమీక్ష నిర్వహించగా, పోలీస్ అధికారులు సిబ్బంది కనబరిచిన పనితీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన, బాధ్యతాయుతమైన దర్యాప్తు జరగడం వల్లే బాధితులకు న్యాయం చేకూరుతుందని, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు



సమర్థవంతంగా పని చేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా విచారణ పూర్తిచేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్ బ్లూ కోలట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్ను మరింత బలోపేతం చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్ను కఠినంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఇన్స్పెక్టర్లు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

# చిట్యాల నుంచి మేడారం జాతరకు 30 బస్సులు

### పరకాల మేనేజర్ రాం ప్రసాద్



చిట్యాల, జనవరి 22 మేజర్ న్యూస్: ఈ నెల 27 నుంచి 31 వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు చిట్యాల నుంచి 30 బస్సులు కేటాయించినట్లు పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక షెల్టర్ నుంచి భక్తుల సౌకర్యార్థం కోసం మేడారం జాతరకు వెళ్లడానికి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. భక్తులకు సౌకర్యార్థం కోసం ప్రత్యేక బస్సుల ద్వారా మేడారం అమ్మ వారి గద్దెల వరకు నడుస్తాయని ఆయన చెప్పారు. ప్రత్యేక బస్సులో వెళ్లడానికి టికెట్ ధర పెద్దలకు రూ. 260, పిల్లలకు 150 రూ. చెల్లించాలన్నారు. ప్రత్యేక బస్సులలో మహిళల కు మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల పరిసర ప్రాంతాల భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రాంప్రసాద్ కోరారు.

# పత్రికలపై బురద జల్లడం సరికాదు



మంగపేట, జనవరి 22, సూర్య (మేజర్ న్యూస్): తప్పుడు పనులకు పాల్పాడే వారి విషయంపై వార్తలు ప్రచురిస్తే పాత్రికేయులకై, పత్రికా యాజమాన్యంపై బురద జల్లడం సరికాదని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. నిర్భయంగా, నిక్సాన వార్తలు ప్రచురిస్తే అధికార పార్టీ అండతో పాత్రికేయులపై కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) ప్రకారం ప్రతి పౌరుడికి భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కు ఉంటుందని కానీ కొందరు అధికార అహంకారంతో ఇతరుల హక్కులని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వంకి ప్రజలకి వార దిగా ఉంటూ నిత్యం వాస్తవాలు ప్రచురించే పాత్రికేయులపైనే తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదని అన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బోర్ నరసాపురం సెంటర్ పై తగు విచారణ జరిపి తప్పు చేసిన వారు ఎవ్వరైనా వారిపై తగు చర్యలు తీసుకొని అన్యాయం గా అమ్ముకున్న ధాన్యం డబ్బులను రికవరీ చేయాలని అన్నారు.

# గణపురం నుండి మేడారం జాతరకు 40 ఆర్టీసీ బస్సులు

### పరకాల డిఎం రాంప్రసాద్

గణపురం రూరల్, జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క - సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిందని పరకాల డిపో మేనేజర్ జి రాంప్రసాద్ తెలిపారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో గణపురం సంత నుండి ఏర్పాటు చేయనున్న తాత్కాలిక షెల్టర్ నుండి ఈనెల 27 నుండి 30 తేది వరకు మేడారం వరకు 40 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని డిపో మేనేజర్ జి. రాంప్రసాద్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఈ బస్సులు మేడారం అమ్మవారి గద్దెల వరకు నడుస్తాయన్నారు. టిక్కెట్టుధర పెద్దలకు రూ 200 పిల్లలకు 120 ఈ స్పెషల్ బస్సుల్లో కూడా మహిళలకు మహా లక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశాన్ని గణపురం పరిసర ప్రాంతాల భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిఎం విజ్ఞప్తి చేశారు.



# రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధన పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

### జిల్లా రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 22 (మేజర్ న్యూస్): రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలో గల విద్యాశాఖ కార్యాలయంలో, జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత పట్ల ట్రాఫిక్ నియమాల గురించి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఫోటో ముద్రణతో కూడిన నోట్ బుక్స్ బహూకరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నిబంధన పట్ల అవగాహన కలిగితే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చుని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణా శాఖ అధికారులు బరాగాడి శ్రీనివాస్, వై వినోద్ రెడ్డి, ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది



# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని యధావిధిగా అమలు చేయాలి: వేమునూరి ప్రభాకర్ రెడ్డి

### ఉపాధి కూలీలకు కరపత్రాలు పంపిణీ

కాటారం, జనవరి 22, మేజర్ సూర్య న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని రద్దుచేసి నూతనంగా ప్రవేశపెట్టిన విబి జీ రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాటారం కాంగ్రెస్ పార్టీ నేతలు మండలంలోని చింతకాని, బయ్యారం గ్రామాలలో ఉపాధి పని చేస్తున్న కూలీలకు కరపత్రాలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం నిరుపేదలకు ఉపాధి కల్పించాలని ప్రధాన ఉద్దేశంతో ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బిపి జి రామ్ జి పథకంగా మార్చి రాష్ట్రాలపై భారం మోపుతూ ,ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు.. ఉపాధి కూలీలకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మంథని నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షుడు చీమల సందీప్,చింతకాని సర్పంచ్ రెవెళ్ళి సమ్మయ్య, బయ్యారం సర్పంచ్ లింగయ్య ఉప సర్పంచులు రాకేష్,శ్రీనివాస్



,భాస్కర్ , సత్తయ్య,రాజబాపు, ధబ్బెట రాజేష్, ఏఎంసి వైస్ చైర్మన్ బ్రహ్మంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత మేడారమే లక్ష్యంగా పనిచేస్తాం




### ప్రపంచ పర్యావరణ సంస్థ ములుగు జిల్లా అధ్యక్షుడిగా బొల్లు నాగేంద్ర కుమార్


తాడ్వాయి జనవరి 22మేజర్ న్యూస్ సూర్య : పర్యావరణ పరిరక్షణ కోసం గత 14 సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థకు ములుగు జిల్లా నూతన అధ్యక్షులుగా తాడువాయి మండల కేంద్రానికి చెందిన వార్డు మెంబర్ బొల్లు నాగేంద్ర కుమార్ ని ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు భద్ర జాతీయ కార్యదర్శి సాగర్ నియమించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం బొల్లు నాగేంద్ర వారి మిత్రబృందం చాలా అద్భుతంగా కృషి చేస్తున్నారు. వారు చేస్తున్న పనులను ప్లాస్టిక్ రహిత మేడారం నిర్మాణం కోసం కాలుష్య రహిత మేడారం నిర్మాణం ఈనెల 28న జరగబోయే మేడారం మహా జాతరలో నూతన జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర కుమార్ సారథ్యంలో జిల్లా ఎస్పీని కలెక్టర్ ని కలిసి జంపన్న వాగు వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి కోట్లాది మంది భక్తులు ఆరాధ్య దైవాలు సమ్మక్క సారక్క వనదేవతలను కాపాడుకోవాల్సినటువంటి విశిష్టతను ప్రతి ఒక్కరికి తెలియజేసి జాతరను కాలుష్యరహితంగా నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి స్వచ్ఛంద సంస్థ నుంచి మీడియా నుంచి సంపూర్ణ సహకారం తీసుకొని మహా ఉద్యమంగా పర్యావరణ పరిరక్షణ ఏకైక లక్ష్యంగా భవిష్యత్తు తరాలకి స్వచ్ఛమైన ప్రకృతిని అందించడానికి ప్రకృతి తల్లుల దీవెనతోటి ప్రతి ఒక్కరిని చైతన్యవంతులుగా ఈ మేడారం మహా జాతరను ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ వేడుకగా భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించడానికి జాతరలో మైకులలో పెద్ద మొత్తంలో ప్రచారం కల్పించి కాలుష్య తీవ్రతను తగ్గించడానికి ప్రపంచ పర్యావరణ సంస్థ పెద్ద ఎత్తున కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రజలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మేడారం జంపన్న వాగు బ్రిడ్జి మీద జాతర ప్రారంభానికి ముందు రోజు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

దేశంలో ఉన్న ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ స్ఫూర్తితో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి గత 14 సంవత్సరగా కృషి చేస్తుంది ఈ జాతరలో కూడా జూట్ బ్యాగులను క్లాతు బ్యాగులను విస్తృతంగా పంచిపెట్టి ప్రజలందరికీ పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తామన్నారు .ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షుడు బొల్లు నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థలు పనిచేయడం ఆ సమ్మక్క సారలమ్మకు వనదేవతలకు సేవ చేసినట్టుగా భావిస్తున్నాను. నేను పుట్టిన గడ్డ భవిష్యత్తులో ప్రపంచ ప్రసిద్ధి చెందినటువంటి మహా జాతర కాబోతున్నందుకు పర్యావరణ రహిత మేడారం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస పటేల్, జాతీయ యువజన కార్యదర్శి సుమేర్ ,జనగాం జిల్లా అధ్యక్షుడు యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎదురెదురుగా మోటార్ సైకిళ్లు ఢీ

### ముగ్గురికి గాయాలు



వెంకటాపురం, నూగూరు జనవరి 22 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండల కేంద్ర శివారులోని మరికాల రోడ్ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న జరిగింది ఘట నలో ముగ్గురు యువకులు తీవ్రంగాగాయపడ్డారు. 108 అంబులెన్స్ లో గాయపడిన వారిని వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎటూరునాగారం, ములుగుకు తరలించనున్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి




### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమావేశం

హనుమకొండ, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో చర్చించిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో త్రైమాసిక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వివిధ సమస్యలను కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ప్రతి మూడు నెలలకు ఓసారి కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. నగరంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు ఏదైనా పార్కు స్థలాన్ని గుర్తించాలని



అధికారులకు, కమిటీ సభ్యులకు సూచించారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ డిడి నిర్మల, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఇ.వి.శ్రీనివాస్ రావు, పల్లెపాడు దామోదర్, సింగారపు రవి, నునావత్ జవహర్ లాల్, రడపాక పరంజ్యోతి, వద్దిరాజు రామచంద్ర, కాజీపేట హనుమకొండ పరకాల, మామునూరు ఏసీపీలు, వివిధ శాఖల అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఫైరింగ్ సాధనలో పాల్గొన్న పోలీస్ అధికారులు

హనుమకొండ, జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య: వార్షిక ఫైరింగ్ సాధనలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగానికి చెందిన పోలీస్ సిబ్బందితో పాటు శాంతి భద్రతలకు చేందిన పోలీస్ అధికారులు గత రెండు రోజులుగా ధర్మసాగర్ మండల కేంద్రం శివారులో ప్రాంతంలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫైరింగ్ రేంజ్లో ఫైరింగ్ సాధన చేస్తున్నారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్తో పాటు, డిసిపిలు,అదనపు డిసిపిలు, ఏసిపిలు,ఆర్.ఐలు ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొని వివిధ రకాల తూపాకులతో సాధన చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రాబోవు రోజుల్లో ఈ ప్రాంతాన్ని ఫైరింగ్ సాధన చేసేందుకుగాను మరింత అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం కోసం తీసుకోవల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫైరింగ్ సాధనలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి రివార్డులను అందజేయడం జరుగుతుందని సీపీ తెలిపారు. కార్యక్రమములో డిసిపిలు అంకిత్ కూమార్, దారా కవిత, రాజమహేంద్రనాయక్,ఏ.ఎస్పీలు చేతన్, శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నేహ్రా,అదనపు డిసిపిలు సురేష్కుమార్, రవి, రాయల ప్రభాకర్ రావు, శ్రీనివాస్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.







## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ టౌన్, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రా న్ని గురువారం వరంగ ల్ పార్లమెంట్ సభ్యురా లు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి శాస్త్రవేత్తలతో సమావేశమై, వ్యవసాయ పరిశోధనల ప్రగతి, రైతులకు అందిస్తున్న సాంకేతిక సహాయం, కొత్త పంటల అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా పత్తి, వరి వంటి అవసరమైన పంటల సాగు వివరాలు, పంటలు లాభసాటిగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై శాస్త్రవేత్తల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలను మరింత ప్రయోజనకరంగా రూపొందించాలని తెలిపారు. శాస్త్రవేత్తలు రైతుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే పరిశోధన ఫలితాలు నేరుగా రైతుల వరకు చేరాల్సిన అవసరం ఉందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే వరంగల్లోని టెక్స్టైల్ రంగానికి అనుసంధానంగా ఇక్కడ పండించిన పత్తిని వినియోగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు..ఉద్యానవన పంటలైన మిర్చి, మామిడి, పసుపు, పత్తి తదితర పంటలపై పరిశోధనలు వరంగల్ ప్రాంతంలో జరిగేలా ప్రతిపాదనలు అందిస్తే, వాటిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండిస్తున్న పత్తి, వరి అవశేషాలను తగలబెట్టకుండా నేలలోనే కలియదున్ని సేంద్రియ ఎరువుగా మార్చే విధంగా షెడ్డర్ తో పాటు మల్చర్ లను రైతులకు అందుబాటులో తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అక్కడ కొనసాగుతున్న వివిధ పంటల పరిశోధనలను డాక్టర్ కడియం కావ్య స్వయంగా సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఉమా రెడ్డి, అగ్రికల్చర్ కాలేజీ ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, శాస్త్రవేత్తలు, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ - 2 ప్రోగ్రాం ఆఫీసర్గా పెద్దూరి నియామకం



నెల్లికుదురు జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-2 కు ప్రోగ్రాం ఆఫీసర్గా పెద్దూరి వెంకటేశ్వర్లు నియామకం అయినట్లు కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం చరవాణిలో మాట్లాడుతూవిద్యార్థుల్లో సామా జిక స్పృహను పెంపొందించడం, సేవాభావాన్ని అలవరచడం, జాతీయ స్థాయి కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యాన్ని కల్పించడం వంటి లక్ష్యాలతో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు అమలవుతాయని అన్నారు. నూతనంగా నియమితులైన ప్రోగ్రాం ఆఫీసర్ పెద్దూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవా కార్యక్రమాల అమలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను చురుకుగా పాల్గొనేలా కృషి చేస్తానని తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు చేసిన యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ లకు ప్రోగ్రాం ఆఫీసర్ పెద్దూరి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్గా ఎంపిక చేసినందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాస్ అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నూతన ప్రోగ్రాం ఆఫీసర్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోటు పనుల నిర్మాణం లో వేగం పెంచండి





### కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ భద్రకాళి మాడవీధుల నిర్మిత పనుల పరిశీలన

వరంగల్ టౌన్, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పరిధి కిలా వరంగల్ లో కొనసాగుతున్న మోటు పనుల నిర్మాణం లో వేగం పెంచాలని కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం మోటు నిర్మాణ పనులతో పాటు భద్రకాళి మాడవీధుల నిర్మిత పనులను పరిశీలించిన వైస్ చైర్మన్ వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ మోటు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు.అనంతరం హన్మకొండ పరిధి భద్రకాళి ఆలయంలో కొనసాగుతున్న మాడ వీధుల నిర్మాణ పనులను ప్రత్యక్షం గా పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమం లో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి ,సి పి ఓ అజిత్ రెడ్డి ,ఏ సి పి ప్రశాంత్ ,ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**క్రీడాకారులకు ఎల్లప్పుడు అండగా ఉంటా...**

**గీసుగొండ సర్పంచ్ - వీరగోని రాజ్ కుమార్**

**గీసుగొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీఎం కప్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్**

గీసుగొండ జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఆయ న ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆ రోగ్యవంత మైన జీవనశైలి,సమగ్రమైన వ్యక్తిత్వ వికాశానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు.





గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఔత్సాహిక క్రీడాకారులు సీఎం కప్ ద్వారా తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని సర్పంచ్ అన్నారు.గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపి మండల,జిల్లా, రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని కోరారు.క్రీడాకారులకు ఏ అవసర మొచ్చినా తనను సంప్రదించాలని ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.కాగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులకోసం రూ.5వేలు అందచేశారు.కాగా పాఠశాల ఆవరణలో బోరు సౌకర్యం కావాలని ఎచ్.ఎం సుభాష్ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి బోరు వేపిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గీసుగొండ ఎంఈఓ రవీందర్ ,ఉపసర్పంచ్ ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మమత,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన డా.కాళీ ప్రసాద్

గీసుగొండ జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)సమాజానికి,ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు.గురువారం మండలకేంద్రంలో సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ కాళీ ప్రసాద్ రావు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగ్ ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని,పత్రికలకు స్వేఛ్ఛ చాలా ముఖ్యమని అన్నారు.జర్నలిస్టులు ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా,వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కొంగ రవికుమార్, మండల కార్యదర్శి కందికొండ ప్రదీప్,ముల్క సత్యనారాయణ,మర్రి కుమార్,కోట ఏలియా,జన్నపురెడ్డి మోహన్ రెడ్డి, చాపర్తి అనిల్, తాటికొండ సురేష్, చిన్నగారి ప్రకాష్,కోట దేవయ్య,సూర్య రిపోర్టర్ కోల విష్ణు చందర్ తదితరులు పాల్గొన్నారు.





## కడారి సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సమ్మయ్య

కాటారం, జనవరి 22, మేజర్ సూర్య న్యూస్: కాటారం గ్రామానికి చెందిన కడారి సమ్మయ్య వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ బుధవా రం ఉదయం మరణించారు విషయం తెలుసుకొని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మృతిని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి క్లిష్ట సమయంలో మనో ధైర్యం కోల్పోకుండా ఉండాలని అన్నారు అనంతరం కడారి సమ్మయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్,వార్డ్ మెంబర్లు పసుల మొగిలి, తోట్ల శ్రీకాంత్ , డాక్టర్ బండి శ్రీనివాస్, భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్ యాదవ్, మాచెర్ల రాజేందర్, కడారి మల్లయ్య, కడారి వెంకటస్వామి, కడారి రమేష్,కడారి శేఖర్ తదితరులు ఉన్నారు.

## పగడాల పరామర్శ



గీసుగొండ జనవరి 22 మేజర్ న్యూస్(సూర్య)మండల కేంద్రానికి చెందిన పొగాకు ఆగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ సందర్భంగా ఆగయ్య కుమారులు పొగాకు సది,పోగాకు రవి లను పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.అలాగే మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కొంగ రవికుమార్, మండల కార్యదర్శి కందికొండ ప్రదీప్,ముల్క సత్యనారాయణ,మర్రి కుమార్,కోట ఏలియా,జన్నపురెడ్డి మోహన్ రెడ్డి, చాపర్తి అనిల్, తాటికొండ సురేష్, చిన్నగారి ప్రకాష్,కోట దేవయ్య,సూర్య రిపోర్టర్ కోల విష్ణు చందర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పయ్యపల్లి లో ఉపాధి హామీ పనులు ప్రారంభం



గణపురం రూరల్, జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను స్థానిక సర్పంచ్ ఎలుక పెళ్లి రమేష్ఉప సర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్ లు గురువారం ప్రారంభించారు. రైతుల పంట పొలా లకు వెళ్లే కాలువను ఉపాధి హామీ పథకం ద్వారా పొలాలకు నీరు వెళ్ళేటట్టు కాలువలో ఉన్న చెట్లను మట్టిని తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్ అసిస్టెంట్ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో టీఏ రాజశ్రీ పంచాయతీ కార్యదర్శి చంద్రగిరి రాకేష్ వార్డ్ మెంబర్ ఎలుక పెళ్లి సంధ్య నవీన్ కారోబార్ రైతులు కూలీలు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం కొత్తగూడ మండల స్థాయి విజేతలు వీరే.

**కొత్తగూడ జనవరి 22 (మేజర్ న్యూస్ (సూర్య)**



కొత్తగూడ మండల కేంద్రం లోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో కొత్తగూడ మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల స్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాసం, డ్రాయింగ్, సోలో సాంగ్ లలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడ మండలం విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ మనది ప్రజాస్వామ్య దేశం అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ముఖ్యంగా యువత ఓటు హక్కు ను బాధ్యతగా స్వీకరించాలని, ధన,కుల, మత, వర్గ బందు ప్రీతీ వంటి అంశాల వంటి బేషజాలకు పోకుండా కరెప్షన్ లేని మంచి లీడర్ ను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు, మండల స్థాయి విజేతలు,ఉపన్యాసం,వి శివుడు ఎం ఎస్ ఎస్ స్పోర్ట్స్ స్కూల్ ఫస్ట్ ప్రైజ్,సి యచ్ చరణ్య కే జి బి వి కొత్తగూడ సెకండ్ ప్రైజ్వ్యాసరచన,గుగులోత్ నందిని, ఫస్ట్ ప్రైజ్ టీ డబ్ల్యూ ఏ హెచ్ ఎస్(జి)కొత్తగూడ,డి. మధుప్రియ సెకండ్ ప్రైజ్ టి డబ్ల్యూ యూఆర్,జెసి(జి)కొత్తగూడ,డ్రాయింగ్ ఫస్ట్ ప్రైజ్ సియచ్.శ్రావ్య టి డబ్ల్యూ ఏ హెచ్ ఎస్(జి)కొత్తగూడ సెకండ్ ప్రైజ్ జి. సుమశ్రీ ఎం పి యు పి ఎస్ కొత్తగూడసోలో సాంగ్: ఫస్ట్ ప్రైజ్ రామటెంకి. సంజన ఎం పి యు పి ఎస్ కొత్తగూడ. గెలుపొందారు.ఈ కార్యక్రమం లో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ డి సారయ్య, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య, సోషల్ ఫోరమ్ తీగల రమేష్ గౌడ, రేగా పాపయ్య,డాక్టర్ వాసం వీరాస్వామి, బి మంగీలాల్, నామాల మోహన్, సిర్పేలు యల్ వెంకన్న, మంకిడి ఉపేందర్,జి లలిత, వి సంధ్య, యం స్వప్న, యస్ అరుణ, యం మల్లేశ్వరి, యం రజిత, ఎంపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వాహనదారుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం.

**-గార్ల బయ్యారం సీఐ రవీందర్.**

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 22**




రోడ్డు ప్రమాదాలను తగ్గించి వాహనదారుల సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్-- అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గార్ల బయ్యారం సీఐ రవీందర్ తెలిపారు.జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశానుసారం గురువారం బయ్యారం లారీ అసోసియేషన్ వద్ద అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ లో భాగంగా గార్ల బయ్యారం సీఐ ఎల్.రవీందర్ పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలను వివరించి బయ్యారం మండలంలో గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాలు గురించి వివరిస్తూ దానికి గల కారణాలను వివరించారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాల నడపరాదని మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వకూడదని సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని ఓవర్ లోడ్ వాహనాలను నడపారాదని సూచించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై కే. తిరుపతి,బయ్యారం పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## మాధన్నపేట అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం

**- డా,రాణా ప్రతాప్ రెడ్డి**

**నర్సంపేట జనవరి 22, సూర్య (మేజర్ న్యూస్)**



నర్సంపేట మున్సిపాలిటీలోని 1వ వార్డు మాధన్నపేటలో కేంద్ర ప్రభుత్వ పతకాలకు ఆకర్షితులై పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన దొంతరబోయిన రమేష్ ఆధ్వర్యంలో మాధన్నపేట నుండి 25 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీ లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతు ప్రజలందరూ కూడా గత 12 సంవత్సరాలుగా ప్రియతమ దేశ ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై కాషాయ పార్టీ కండువా కప్పుకొని భారతీయ జనతా పార్టీ లోకి చేరడం జరిగింది. మాధన్నపేటలో పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటికలో, డంపింగ్ యార్డ్, సి.సి రోడ్లు, విధి దీపాలు, రైతు వేదిక, ఉజ్వల పథకం కింద ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ మరియు అనేక రకాల పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని చూసి ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని తెలియచేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రా రెడ్డి, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, సుంకరి రవీందర్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ భాష బోయిన రాజు, మండల నాయకులు జరుపుల వీర్నాన్న జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ కోమండ్ల సప్తగిరి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లంకొండ శ్రీను, సూనె రంజిత్, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, గంధం రాజు, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్ర బాబు, ఠాకూర్ విజయ్ సింగ్, వరంగటి రాజు కుమార్, కార్యదర్శులు చేను నరేష్, అశోక్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, అల్లం నిఖిల్ పటేల్, పుప్పాల కళ్యాణ్ మరియు జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన పడమటి గూడెం సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య.



**నర్సింహులపేట జనవరి 22 సూర్యా మేజర్ న్యూస్.**

గురువారం మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి వార్డు సభ్యులు యాకన్న మండల తహసిల్దార్ రమేష్ బాబుకు ప్రభుత్వ భూములను గుర్తించాలని వినతిపత్రం అందజేశారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహిళా సంఘాలకు గ్రామ వివో లకు భవనాలు కేటాయించిన సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ భూములను గుర్తించాలని వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పలయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని గ్రామంలో మహిళలకు కేటాయించిన భవనాలలో ప్రభుత్వ భూమిని కేటాయించి ప్రభుత్వానికి అండగా ఉండాలని వారు కోరారు.

## వీధి కుక్కలకు వింత రోగం..

**భయాందోళనలో స్థానికులు.**

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 22**



బయ్యారం మండలంలో వీధి కుక్కలకు వింత రోగం సోకిందని ప్రజలు భయభ్రాంతులకు గురవు తున్నారు.మండల కేంద్రంలో ఏ వీధికి వెళ్లిన కుక్కలకు చర్మం ఊడి, నల్లటి, ఎర్రటి మచ్చలతో దర్శన మిస్తు న్నాయి. దద్దుర్లు లేచి దురదతో కుక్కలకు పుండ్లు, నీరు కారడంతో ఈగలు, దోమలు వాలి ఇండ్లలోకి వస్తున్నాయని, కుక్కలకు సోకిన ఎలర్జీ చర్మ రోగం మనుషులకు సోకే ప్రమాదం ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ప్రజలు నిర్వహిస్తున్న విందులు, వినోదాలు, పలు శుభకార్యాల వద్ద కుళ్ళిన మిగులు వ్యర్థలు తిని వ్యాధుల బారిన పడుతున్నాయి.అలాగే మండల కేంద్రంలో పారిశుధ్యం శానిటేషన్ పనులు గ్రామ పంచాయతీ అధికారులు పారిశుధ్యం, శానిటేషన్ పై ప్రత్యేక చొరవ చూపాలని, కుక్కలకు పశు వైద్య అధికారుల సూచనలు సలహాలతో నివారణ చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యం కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కురియాల చంద్రయ్యను పరామర్శించిన బీజేపీ మండల కార్యదర్శి.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 22**

బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతి కి చెందిన బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షులు కురియాల చంద్రయ్యకు బుధవారం అర్ధరాత్రి ఛాతినొప్పి రావడంతో అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ఖమ్మం సంకల్ప హాస్పిటల్ కు తరలించించారు. వైద్యులు చంద్రయ్యకు స్టెంట్ వేసి చికిత్స అందించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ హాస్పిటల్లో చికిత్స పొందితున్న చంద్రయ్యను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకం**

**బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, ఇటుకలపల్లి సర్పంచ్ జెర్రిపోతుల రాజు,**





**బచ్చన్నపేట,జనవరి22మేజర్ న్యూస్ (సూర్య )**

సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకమని బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, ఇటుకలపల్లి సర్పంచ్ జెర్రిపోతుల రాజు అన్నారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.బచ్చన్నపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, ఇటుకలపల్లి గ్రామ సర్పంచ్ జెర్రీపోతుల రాజు మాజీ సర్పంచ్ నల్లగొని బాలకిషన్ గౌడ్ గ్రామ పెద్దల సహకారంతో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాల ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే పరమావధిగా సూర్య పత్రిక కొనసాగడం అభినంద నీయమన్నారు. జరుగుతున్న వాస్తవాలను యధావిధిగా ప్రజలకు అందించి, ఆలోచింప జేసేలా చైతన్య పరుస్తూ,ఉన్నది ఉన్నట్లు వార్తలను అందజేస్తూ మన్నలను పొందుతుందని అన్నారు. పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, పేర్కొన్నారు. ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా మీడియా చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా సూర్య పత్రిక నిలుస్తుందని తెలిపారు.పత్రిక ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ అల్వాల రాజు, మాజీ ముని్స మున్సిపల్ చైర్మన్ వేముల సత్యనారాయణరెడ్డి, మచ్చ ప్రవీణ్, కళ్యాణం సమ్మయ్య, లింగాల రాజేందర్ రెడ్డి, అల్వాల మహేందర్, కేసిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ చింతల రాజిరెడ్డి,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం ఐదు వార్డులకు పోటీ

**- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య వెల్లడి**



**మరిపెడ,జనవరి 22,మేజర్ న్యూస్(సూర్య):** త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మరిపెడ పురపాలక సంఘం ఎన్నికల్లో సిపిఎం పార్టీ 5 వార్డులలో పోటీ చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రకటించారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ లో 15 వార్డులు ఉండగా,అందులో ఐదు వార్డులకు గాను సిపిఎం స్వతంత్రంగా పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.మిగిలిన వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారానికి అనుకూలంగా ఉన్నవారికి మద్దతునిస్తామని ప్రకటించారు.మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా సీతారాంపురం,ఇందిరా నగర్ కాలనీ,రామ విలాస్ బజారు.మైనార్టీ కాలనీ, హౌసింగ్ బోర్డు,తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా బిఆర?స్, కాంగ్రెస్ పార్టీ లు మున్సిపాలిటీ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు.వచ్చిన కోట్ల రూపాయల నిధులను ఏం చేశారో బహిరంగంగా ప్రకటించాలని సవాల్ చేశారు.465 సర్వే నెంబర్లు పేదలు కట్టుకున్న ఇండ్లను తొలగించాలని ఆనాటి పాలకులు తీవ్ర ప్రయత్నం చేయగా సిపిఎం ఎర్రజెండా వారికి అండగా నిలబడి గుడిసెలను కాపాడిందన్నారు.వర్షం వస్తే కాలనీలన్నీ బురదమయంగా మారుతున్నాయని ఇన్నేళ్లయిన పార్టీలు మారుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ అభివృద్ధి మాత్రం జరగడంలేదని వీరయ్య మండిపడ్డారు.అందుకే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం ను ఆదరించాలని,మున్సిపల్ వ్యాపారస్తులపై విపరీతమైన పన్నులు వేస్తుంటే బిఆర?స్,కాంగ్రెస్ పార్టీలు వాటిని నియంత్రించలేకపోయాయని ధ్వజమెత్తారు.మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం కు ప్రాతినిధ్యం కల్పిస్తే ప్రజల హక్కుల కోసం నిలబడుతుందన్నారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న,బోడపట్ల రాజశేఖర్,కొండ ఉప్పలయ్య,దొంతు మమత, కందాల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో ను సన్మానించిన బిఆరస్ నాయకులు ఆల్వాల ఎల్లయ్య

**బచ్చన్నపేట జనవరి 22మేజర్ న్యూస్ (సూర్య )**

బచ్చన్నపేట మండలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో ఇంద్రవల్లి హుస్సేన్ ను బిఆర?స్ పార్టీ నాయకులు అల్వాల ఎల్లయ్య మరియు బి ఆర?స్ జిల్లా యువజన నాయకులు ఇరుగు సిద్ధులు తో కలిసి నూతన ఎమ్మార్వో హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాట్ల డానియల్, తాండ్ర కరుణాకర్, పాల్గొన్నారు.

# గ్రామంలో మద్యపాన నిషేధం




**బచ్చన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)**

కొడవటూర్ గ్రామ ప్రజలుఈ రోజు జరిగిన గ్రామ సభలో సర్పంచ్ నీల కవిత చేసిన తీర్మానాకి సంపూర్ణ మద్దతు తెలిపా రు గ్రామ అభివృద్ధిలో మొదటి గ్రామ సభలో పాలక వర్గం చేసిన తీర్మానం గ్రామలో మద్యపాన నిషేధం1.26.2026 రోజునుండి కొడవటూరు గ్రామం లో మద్యపాన నిషేధం అమలులో ఉంటుంది కావున గ్రామ ప్రజలు సహకరించ గలరు అని పాలకవర్గ సభ్యులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యపాన విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తప్పవారి తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగం దయాకర్ రెడ్డి, ఎంపీపీ ఎస్ హెచ్ ఎం రాజశ్రీ, జడ్.పి.హెచ్.ఎస్ హెచ?ం స్వామి, ఏఈఓ అజయ్, అంగన్వాడి టీచర్లు ప్రేమలత, శ్యామల, వివో ఏ వాని,శోభ, ఆశా వర్కర్ అనిత పిఎస్,రూప ఎఫ్,ఎ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ భద్రత;సర్పంచ్ పార్వతి,హథిరాం నాయక్



మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గ గార్ల మండలం పరిధిలోని నెహ్రూ సెంటర్ సమీపంలో గురువారం గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హతిరం,పార్వతి ఉన్న పలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చుట్టూ ఇనుప జాలి వేసి భద్రత కల్పించారు.వారు తెలియజేస్తూ అనేక సార్లు ట్రాన్స్ఫార్మర్లు పై కోతులు వాటిపై దూకుడం వల్ల ట్రాన్స్ఫార్మర్లు సర్క్యూట్ వల్ల ఫీజులు కొట్టడంతో గ్రామాలలో కరెంటు సమస్యలు తలెత్తడంతో అలాంటి ఇబ్బందులు జరగకుండా మొత్తం 35ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ఇనుప జాలి వేసి భద్రత ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో పలువురు. గ్రామస్తులువర్షాకాలంలో హై బిటెన్షన్ వైర్లు తగిలే అవకాశం లేకుండా చెయ్యడంతో ప్రజా ప్రతినిధులు,అధికారులు,గ్రామ ప్రజలు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.బిటెన్షన్ వైర్లు తగిలే అవకాశం లేకుండా చెయ్యడంతో ప్రజా ప్రతినిధులు, అధికారులు,గార్ల మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ,మధు లైన్మెన్ వెంకన్న సిబ్బంది,నరేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క- సారలమ్మ జాతర చైర్మన్‌గా జక్కుల ఐలయ్య

**భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఉత్సవ కమిటీ నియామకం గురువారం పూర్తయింది. ఈ నెల 28 నుంచి 31 వరకు జరగనున్న జాతర ఉత్సవ కమిటీ చైర్మన్?గా ముల్కనూర్ గ్రామానికి చెందిన జక్కుల ఐలయ్యను నియమించినట్లు దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు తెలిపారు. చైర్మన్?తో పాటు ఉత్సవ కమిటీలో 13 మంది డైరెక్టర్లను నియమించారు. ఇటీవల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 14 మంది పేర్లతో దేవాదాయ శాఖకు సిఫారసు చేయగా, ఆ మేరకు నియామక ప్రక్రియను శాఖ పూర్తి చేసింది. ఉత్సవ కమిటీ ఎన్నికలో ముల్కనూర్ గ్రామానికి చెందిన 12 మందికి, భీమదేవరపల్లి గ్రామానికి చెందిన ఇద్దరికీ అవకాశం కల్పించారు. 45 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు ఈసారి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

# సంఘ సేవలో యువత ముందుకు రావాలి

## చేయూత పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్



**ఆత్మకూరు జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య):** గురువారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో చేయూత పురుషుల పొదుపు సంఘం యొక్క మూడవ వార్షిక సమావేశము సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు నీల రవీందర్ అధ్యక్షతన వార్షికోత్సవ సభ జరిగినట్లు వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి



హాజరైన సంఘ సభ్యులందరికీ 2025సంవత్సరానికి సంబందించిన పరిపాలన సభ్యులఆర్థిక లావాదేవీల అంశాలతో కూడినటువంటి 28 పేజీల నివేదికను తయారుచేసి సభ్యులకు అందించి సమావేశంలో ప్రవేశపెట్టి సభ్యుల ఆమోదం తీసుకున్నట్లు రవీందర్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సమిష్టిగా పొదుపు చేయు అలవాటును ప్రవేశపెట్టుటకు, సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించుటకు, పరస్పర సహాయం, ద్వారా సభ్యుల ఆర్థిక సాంఘిక స్థితిని మెరుగుపరిచే ఉద్దేశంతో మన గ్రామంలోపొదుపు సంఘాన్ని 220 మంది సభ్యులతో నవంబర్ 2022న ప్రారంభించామన్నారు గ్రామాలలో పొదుపు సంఘాలు బంగారు బాతులాంటివని వాటిని కాపాడుకొనుటకు యువత సంఘ సేవల్లో ముందుకు రావాలని కోరారు అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నిక మహాసభ అనంతరం అధ్యక్షులుగా నీల రవీందర్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ కరీం,పాలకవర్గ సభ్యులుగా మహమ్మద్ సమీనా, మహమ్మద్ మదిహ, సయ్యద్ అమీన బి లను ఎంపిక చేసామన్నారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు సయ్యద్ కరీం,సయ్యద్ మౌల, బొడిగె రాంబాబు, నీలం కుమార్, షేక్ హుస్సేన్,సయ్యద్ యాకూబ్, శ్రీపతి శోభ, మంగళపల్లి రజిత సయ్యద్ అమీన్నబి, మహమ్మద్ మదహ,మహమ్మద్ సమీన, క్రాంతి, అమితారెడ్డి సంఘ పూర్తి సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మాపూర్ గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేయాలి.

వాటర్ ప్లాంట్ దాత మల్లవరం సుస్మిత వెంకటేశ్వర్ రెడ్డిని అభినందించిన.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.



**బచ్చన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్( సూర్య)**

స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మల్లవరం సుస్మిత వెంకటేశ్వర్ రెడ్డి లక్ష్మాపురం గ్రామానికి దాతగా మినరల్ వాటర్ ప్లాంట్ ఇవ్వగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పళ్ళ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గతమాజీ సర్పంచుల చేసిన పనుల బిల్లుల గురించి అసెంబ్లీలో మాట్లాడుతానని బండ నాగారం నుండి లక్ష్మాపురం మీదుగా కేసిరెడ్డిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తానని గ్రామంలో ఏ సమస్య నా దృష్టికి తేవాలన్నారు . వాటర్ ప్లాంట్ దాత మల్లవరం సుస్మిత వెంకటేశ్వర్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్పన రాజిరెడ్డి. ఉప సర్పంచ్ పిడుగు మహేష్. వార్డు మెంబర్లు రాజిరెడ్డి. లోకేష్. భార్గవి. శ్రీకాంత్. బి ఆర్ ఎస్ నాయకులు బోడిగం చంద్ర రెడ్డి. చల్ల శ్రీనివాస్ రెడ్డి. గంగం సతీష్ రెడ్డి. తాజా సర్పంచులు. మాజీ సర్పంచులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజానాయకుడినిఎన్నుకోవడానికిమనకున్న వజ్రాయుధం ఓటు హక్కు

## మండల విద్యాశాఖ అధికారి రాందాస్

## జాతీయ ఓటర్ల దినోత్సవంలోవిద్యార్థులకు ప్రతిభా పోటీలు......

## అన్ని పోటీలలో బహుమతులు గెలుచుకున్న ఆదర్శ పాఠశాల......

**నెల్లికుదురు జనవరి 22 మేజర్ న్యూస్(సూర్య)**

ప్రజానాయకుడినిఎన్నుకోవడానికిమనకున్న వజ్రాయుధం ఓటు హక్కుఅనిమండల విద్యాశాఖ అధికారి రాందాస?న్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మై ఇండియా - మై ఓటు అంశంపై మండల స్థాయి ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు.అనంతరం విద్యాశాఖ అధికారి రాందాస్ మాట్లాడుతూ ఓటు ఒక మంచి ప్రజా నాయకుడిని ఎన్నుకోవటానికి భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని



తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కునువినియోగించుకోవాలనితెలిపారు.జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ఉన్నత పాఠశాలలో మండలవిద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాసం,చిత్రలేఖన,పాటలపోటీలునిర్వహించారు.విజేతలకు బహుమతులు ప్రధానం చేసి ప్రథమ ద్వితీయ విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపించనున్నటు తెలిపారు.ఉపన్యాస పోటీలోఆదర్శ పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎస్ దీక్షిత్ ప్రథమ బహుమతి ఎం మధు శ్రీ ద్వితీయ బహుమతి పాటల పోటీలో బి సందీప్ ప్రథమ బహుమతి వి శ్రావ్య ద్వితీయ బహుమతి చిత్రలేఖనం పోటీల్లో బి ఆనంద్ ప్రథమ బహుమతి జి శ్రీ వల్లి ద్వితీయ బహుమతి వ్యాసరచన పోటీల్లో జి జోష్నా ప్రథమ బహుమతి పి ప్రకృతి ద్వితీయ బహుమతి లను కైవసం చేసుకున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, బి దేవేందర్, ఎం లావణ్య, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ బి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహా రక్తదాన శిబిరం కు డిసీసీ ఇనుగాలకు ఆహ్వానం



**ఆత్మకూరు జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య):**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం హౌజ్ బుజుర్గ్ గ్రామంలో ఈనెల 26వ తారీకు గణతంత్ర దినోత్సవం నాడు అహ్మదీయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిర కార్యక్రమానికి వరంగల్ కుడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని అహ్మదీయ యూత్ వారు ఆహ్వానించామని ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ కుడా చైర్మన్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి ప్రజలు ఫలు సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు అహమ్మదీయ యూత్ వారు పేర్కొన్నారు. ఇనుగాల వెంకటరామిరెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారన్నారు. తెలంగాణ అనుక్షణం దినపత్రిక 2026- క్యాలెండర్ ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం కుడా కార్యాలయం లో ఆవిష్కరించారు.

# భారత స్వాతంత్ర్య సమర సింహం నేతాజీ

## శుక్రంవారం,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా



నేతాజీ అమర్ రహే! జై హింద్!వ్యాసకర్త అశోక్ పోగు సైకాలజిస్ట్‌డమోటివేషనల్ స్పీకర్. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు.

**కొడకండ్ల,జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)**

జనవరి 23వ తేదీ భారతదేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో సాయుధ పోరాటమే శరణ్యమని నమ్మి, బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను వణికించిన మహోన్నత నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మించిన రోజు. శుక్రవారం రోజున భారత ప్రభుత్వం "పరాక్రమ్ దివస్" (ఘ్రుతీఘ్నెతీఘఎ ఐఱఝుం) గా నిర్వహిస్తోంది.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఆయన వీరత్వం, త్యాగం మరియు దేశభక్తిని స్మరించుకోవాలి.ఈ సందర్భంగా ఆయన పోరాట పటిమను, నేటి యువతకు ఆయన ఇచ్చే స్ఫూర్తిని చాటి చెప్పాల్సిన సందర్భం ఇది."నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను!" – ఈ ఒక్క పిలుపు యావత్ భారత దేశంలో విప్లవ జ్వాలలను రగిలించింది. అహింస ఒక్కటే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను తరిమికొట్టగలమని నిరూపించిన ధీశాలి సుభాష్ చంద్రబోస్. నిరాశలో ఉన్న భారతీయులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, పరాయి పాలన నుండి దేశాన్ని విముక్తం చేయడానికి ప్రాణాలొడ్డి పోరాడిన కర్మయోగి ఆయన. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన నింపిన దేశభక్తి ప్రతి భారతీయుడి రక్తంలో ప్రవహిస్తూనే ఉంది. భయం ఎరుగని పోరాటానికి, స్వార్థం లేని దేశభక్తికి ఆయన నిలువెత్తు రూపం. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా వాయువుల వెనుక నేతాజీ వంటి మహనీయుల ప్రాణ త్యాగాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆయన పోరాట పటిమను, నేటి యువతకు ఆయన ఇచ్చే స్ఫూర్తిని చాటి చెప్పాల్సిన సందర్భం ఇది. ఆత్మవిశ్వాసానికి, సాహసానికి నిలువుటద్దం ఆయన.భారతదేశ చరిత్రలో ఎందరో వీరులున్నారు, కానీ 'నేతాజీ' అనే పేరు వినగానే నరనరాల్లో ఒక తెలియని ఉత్తేజం, దేశభక్తి ఉరకలేస్తాయి. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఆ మహానేత జీవితం మనందరికీ ఒక పాఠం.

అసాధ్యమనే పదానికి తావులేదుఐ.సి.ఎస్ వంటి అత్యున్నత పదవిని తృణప్రాయంగా వదిలేసి, దేశ విముక్తి కోసం కంటకప్రాయమైన మార్గాన్ని ఎంచుకున్నారు బోస్. "ఒక లక్ష్యం కోసం జీవించేవాడు మరణించినా, ఆ లక్ష్యం కోట్లాది మందిలో సజీవంగా ఉంటుంది" అని ఆయన నమ్మారు. నేటి యువత కూడా తాత్కాలిక సౌకర్యాల కంటే, ఉన్నతమైన ఆశయాల కోసం కృషి చేయాలని ఆయన జీవితం చెబుతోంది.నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడికి లోనవుతున్న యువతకు నేతాజీ జీవితం ఒక గొప్ప ఔషధం "మనం పోరాడి గెలవాలి.. లేదంటే పోరాడుతూ మరణించాలి. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవంచకూడదు." --- సుభాష్ చంద్ర బోస్

"నేతాజీ అంటే కేవలం చరిత్రలో ఒక పేజీ కాదు.. మన నరనరాల్లో ప్రవహించాల్సిన విప్లవ తేజం! దేశం కోసం ప్రాణాలర్పించిన ఆ వీరుడి పుట్టినరోజున, మన బద్ధకాన్ని వదిలి బాధ్యతను స్వీకరిద్దాం."జనవరి 23న పరాక్రమ్ దివస్ జరుపుకోవడం అంటే ఆయన ఆశయాలను స్మరించుకోవడమే కాదు, దేశం పట్ల మన బాధ్యతను గుర్తు చేసుకోవడం కూడా.నేతాజీ చూపిన ధైర్యం, క్రమశిక్షణ నేటి యువతకు మార్గదర్శకం. అవినీతి, అన్యాయం లేని నవ భారతాన్ని నిర్మించడమే మనం ఆ మహనీయుడికి ఇచ్చే నిజమైన నివాళి.

# రైతు సంక్షేమానికి ములుకనూర్ సొసైటీ ఆదర్శం

## శ్రీలంక ప్రతినిధుల ములుకనూర్ సహకార సంఘం సందర్శన



**భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య):**

విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్?మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ ఐ ఆర్ డి పి ఆర్), శ్రీలంకలోని భారత హైకమిషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎక్స్పోజర్ కమ్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా, శ్రీలంకకు చెందిన సిలోన్ వర్కర్స్ కాంగ్రెస్ స్థానిక ప్రజాప్రతినిధుల బృందం ములుకనూర్ కో–ఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీని గురువారం సందర్శించింది. 2026 జనవరి 19న భారత్?కు చేరుకున్న ఈ ప్రతినిధి బృందం పది రోజుల పాటు కొనసాగనున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటోంది. వ్యవసాయం, ఉద్యానవనం, జీవనోపాధి ప్రోత్సాహం, సహకార బ్యాంకులు, మహిళల నేతృత్వంలోని కార్యక్రమాలు, ఎకోటూరిజం వంటి రంగాల్లో భారతదేశంలో అమలవుతున్న ఉత్తమ విధానాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. దేశవ్యాప్తంగా గ్రామీణ సహకార రంగంలో ఆదర్శంగా నిలిచిన ములుకనూర్ కోఆపరేటివ్?ను సందర్శించిన ప్రతినిధులకు, సంఘం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, రైతుల సామాజిక--ఆర్థిక అభివృద్ధికి అందిస్తున్న మద్దతు, మధ్యవర్తుల పాత్రను తొలగించి రైతులకు న్యాయం చేకూర్చే విధానాలను అధికారులు వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళల నేతృత్వంలో నిర్వహిస్తున్న డెయిరీ యూనిట్?ను కూడా వారికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ములుకనూర్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఆలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రతినిధులతో పరస్పర చర్చలు జరిపి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. అంతర్జాతీయ ప్రతినిధి బృందం కోసం ములుకనూర్ కోఆపరేటివ్?ను ఎంపిక చేయడం 'ములుకనూర్ మోడల్' రైతుల జీవితాల్లో తీసుకొచ్చిన గణనీయమైన మార్పులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తమ తమ ప్రాంతాల్లో సాధ్యమైన మేరకు ఈ మోడల్?లోని కార్యక్రమాలను అమలు చేయాలని ప్రతినిధులకు సూచించారు. ఈ ఎక్స్పోజర్ కార్యక్రమం ద్వారా ప్రతినిధులు తమ స్థానిక మండలాల్లో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులను అవగాహన చేసుకొని, వాటిని కార్యరూపంలో పెట్టే దిశగా ప్రేరణ పొందుతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

## ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం
## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి




**ఆత్మకూరు జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య):**

గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మరియు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేవు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలోని 39 మంది లబ్ధిదారులకు 39 లక్షల 4 వేల 524 రూ విలువగల కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు మరియు 49 మంది లబ్ధిదారులకు 19 లక్షల 85 వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర?స్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ .500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అనంతరం దేవాలయ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తహసిల్దారు ఎన్ .జగన్ మోహన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, నూతన సర్పంచులు ఆత్మకూరు పర్వతగిరి మహేశ్వరి – రాజు, పెంచికల పేట మందపల్లి మరియా – ప్రసాద్, గూడెప్పాడు పరికి రమేష్ బాబు, కటాక్షపురం షబానా –అబ్దుల్ గఫూర్, నీరు కుళ్ళ తడక నీరజ– శ్రీనివాస్ హౌస్ బుజుర్గ్ సయ్యద్ మౌలా ,తిరుమలగిరి బూర దేవేంద్ర –రాజేందర్, ప్రేమ్ చందు, ఉప సర్పంచ్ ఓరుగంటి కరుణాకర్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, ప్రచార కార్యదర్శి అల్వాల రవి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి, లక్కర్సు కుమారస్వామి, ముద్దం కృష్ణంరాజు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం స్వామి, వంచ రంగారెడ్డి, కృష్ణంరాజు ,ఎలగొండ లింగమూర్తి, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి : మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఈ నెల 28 నుంచి 31 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగనుంది. ఈ మేరకు హైదరాబాద్?లోని మంత్రి కార్యాలయంలో ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్?ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మినీ మేడారంగా పేరుగాంచిన ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని అధికారులను, ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించారు. తల్లుల గద్దెల వద్ద జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్?, రవాణా, భద్రత వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, పిడిశెట్టి కనకయ్య, గుడికందుల శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

- గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందుకు
- సీసీ రోడ్డు,పశువుల షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం
- దంతాలపల్లి సర్పంచ్ పొన్నోటి బాలాజీ



**దంతాలపల్లి, జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య):** ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా, దంతాలపల్లి గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తామని గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ అన్నారు.గురువారం రజక కాలనీలో రు.5 లక్షల వ్యయంతో ఎన?ర?జిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు,అలాగే పశువుల షెడ్డు పనులను డోర్నకకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని, గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి వెంకన్న,వార్డు సభ్యులు,మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి,బొల్లు వీరన్న,సంపత్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.





# సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా భూక్య రవి నాయక్.

**బయ్యారం మేజర్ న్యూస్ సూర్య**



సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు భూక్య రవి నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ వెంకన్న నాయక్ నేతృత్వంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్ జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్ ఆధ్వర్యంలో పని చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.అనంతరం భూక్య రవి నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన జాతికోసం చేస్తున్న అలుపెరుగని పోరాటాలు,జాతి కోసం,జాతి శ్రేయస్సు కోసం,నా వంతు కృషి చేస్తానని, అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను మనకు రావలసిన హక్కుల కోసం పాటుపడతానని నాకు ఇచ్చిన అవకాశాన్ని తూచా తప్పకుండా నిర్వర్తిస్తానని నాకు బాధ్యతనిచ్చిన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీకి,జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

## కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ

**కొత్తగూడ జనవరి 22 (మేజర్ న్యూస్ సూర్య )**



పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ అన్నారు.గురువారం రోజున మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీనగర్ గ్రామానికి చెందిన మహ్మద్ యాకుబ్ కు(18500 )పద్దెనిమిది వేల ఐదు వందల రూపాయల గల సీఎంఆర?ఫ్ చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర?ఫ్) ద్వారా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోడ ఈర్య, టౌన్ ఉపాధ్యక్షులు వెలుదండి వేణు, మండల నాయకులు వజ్జ బాలరాజు,ఈర్య నాయక్, అఫ్జల్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు యాదగిరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో భార్యతో సహా ఇద్దరు కొడుకులకు యావజ్జీవ కారాగార శిక్ష

**కొడకండ్ల,జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)**

ఈ సంఘటన కు సంబంధించి పాలకుర్తి ఇన్స్ స్పెక్టర్ వివరాలు వెల్లడిస్తూ. తేదీ 9.7.2017 రోజున మొండ్రాయి గ్రామానికి చెందిన మృతుడు బూర్గుల ప్రభాకర్ వయసు 58, నిందితురాలైన భార్య అయిన బూర్గుల పూలమ్మతో పెళ్ళి చేసుకొని కొన్ని సంవత్సరాల అనంతరం మృతుడికి భార్యతో మనస్పర్ధలు రావడంతో దంపతులిద్దరు గత 13 సంవత్సరాలు వేరుగా వుంటున్నారు. పెద్ద మనుషుల సమక్షంలో మృతుడు భార్యతో తిరిగి జీవిస్తున్న సమయంలో మృతుడు కుమార్తె పెళ్ళి, ఆస్తి విషయంలో తరుచుగా మరో మారు ఇరువురుకి గొడవలు జరిగేవి దీనితో నిందితురాలు తన ఇద్దరు కుమారులైన భూర్గుల మురళి, భూర్గుల శ్రీకాంత్ ల తో కలసి తేదీ 9.7.2017 రోజున మృతుడితో గొడవ పడటంతో నిందితులు ముగ్గురు కలసి మృతుడు భూర్గుల ప్రభాకర్ ను రోకలి బండతో కొట్టి అతి దారుణం హత్య చేశారు. మృతుడి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న కొడకండ్ల పోలీసులు అప్పటి పాలకుర్తి సిఐ కరుణా సాగర్ రెడ్డి, ఎస్. ఐ సత్యనారాయణ దర్యాప్తు చేపట్టిన సరైన సాక్ష్యాధారాలతో ముగ్గురు నిందితులపై ఛార్జిషీట్ సమర్పించడంతో, ప్రస్తుత జ× పాలకుర్తి ఎ. జానకిరామ్ రెడ్డి మరియు ప్రస్తుత కొడకండ్ల ౌ× జప్త్ర. రాజు , కోర్టు కానిస్టేబుల్ నరేష్ లు సాక్షులను కోర్టు హాజర్ పర్చుడంతో , పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిశ్చంద్రప్రసాద్ బాధితుల తరపున వాదనలు వినిపించగా,గురువారం22 .1 .2026 రోజున జనగామ జిల్లా న్యాయస్థానం జడ్జి అయిన బి. ప్రతిమ ముగ్గురు నిందితులకి జీవిత ఖైదు మరియు 1000/- జరిమానా విధిస్తూ తుది తీర్పు విలువరించినారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మరియు జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ సిబ్బందిని అభినందించినారు.

# బయ్యారం మండలంలో శిధిలమైన రోడ్లను పునఃనిర్మించాలి.



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 22.**

మండలంలో ఆర్ అండ్ బి రోడ్లు శిథిలమైన వాటిని పునరుద్ధరించాలని, బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులో శాంతి కిషన్ నాయక్ గురువారం మహబూబాబాద్ ఆర్ అండ్ బి శాఖ ఇఇ భీమ్లా నాయక్ ని వారి కార్యాలయంలో కలిసి మెమోరాండం ఇచ్చినట్లు సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా బయ్యారం సర్పంచ్ మండలంలో ఆర్ అండ్ బి రోడ్లు బస్టాండ్ సెంటర్ నుండి శోక్లా తండా బిటి రోడ్డు నిర్మాణం త్వరితగరితిన పనులు పూర్తి చేయాలని బయ్యారం గ్రామపంచాయతీలో రోడ్ల పై ప్యాచ్ వర్క్ పూర్తి అయిన పనులను పరిశీలించాలని,బయ్యారం మండల కేంద్రంలో శ్రీ కోదండరామ ఆలయ ఫంక్షన్ హాల్ అరొకొర సదుపాయాలు కలిగి ఉన్న నేపథ్యంలో వాటికి ఫండ్ ను సమకూర్చి అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు మీ వంతు కృషిచేసి దానికి కావలసిన ఎస్టిమేట్ వివరాలను ఇవ్వాలని కోరారు.దానికి స్పందించిన ఆర్ అండ్ బి అధికారి బయ్యారం రామాలయ ఫంక్షన్ హాలును సందర్శించి రామాలయ కమిటీ నిర్వాహకులతో కలిసి మాట్లాడినట్లు తెలిపారు.ఫంక్షన్ హాలుకు కావలసిన అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గాదె కృష్ణారెడ్డి,కార్యదర్శి కొల్ల వెంకటేశ్వరరావు,పెద్దినేని వెంకటేశ్వరరావు, పుట్టకొండ సత్తిబాబు, ఎల్లావుల మల్లయ్య,కోటి,సతీష్, న్యాయవాది పృధ్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

